Registered No. HSE–49/2012-2014. [Price : ₹. 0-25 Paise.

RIGHT TO INFORMATION

ఆంధ్ర ప్రదేశ్ రాజ పత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

PART-V EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No.52] HYDERABAD, SATURDAY, JUNE 16, 2012.

## STATUTORY NOTIFICATIONS OF THE ELECTION COMMISSION OF INDIA AND OTHER ELECTION NOTIFICATIONS

—x—

## NOTIFICATIONS BY GOVERNMENT

### GENERAL ADMINISTRATION DEPARTMENT

*(Elections - F)*

ELECTION TO THE OFFICE OF PRESIDENT OF INDIA – ISSUE OF PUBLIC NOTICE BY THE RETURNING OFFICER FOR THE ELECTION TO THE OFFICE OF PRESIDENT OF INDIA, 2012.

***[Memo No. 5742/Elections.F/2012-10, General Administration (Elections.F) Department, Dated: 14-06-2012.]***

The following Public Notice of the Returning Officer for Election to the Office of the President of India, 2012, New Delhi, Published in the Extraordinary Gazette of India, Part-II, Section 3 sub-section (III), dated the 16th June, 2012; is re-published hereunder:-

**PUBLIC NOTICE**
**OF**
**ELECTION TO THE OFFICE OF PRESIDENT OF INDIA**

WHEREAS a notification under sub-section (1) of section 4 of the Presidential and Vice-Presidential Elections Act, 1952, for the holding of an election to fill the Office of President of India has been issued by the Election Commission, I, V.K. Agnihotri, the Returning Officer for such election, do hereby give notice that–

(i) nomination papers may be delivered by a candidate or any one of his proposers or seconders to the undersigned at his office in Room No. 29, Ground Floor, Parliament House, New Delhi, or if he is unavoidably absent, to the Assistant Returning Officers, Shri S.K. Ganguli, Joint Secretary/ Shri Deepak Goyal, Joint Secretary, Rajya Sabha Secretariat at the said office between 11 A.M. and 3 P.M. on any day (other than a public holiday) not later that the **30th of June, 2012;**

(ii) each nomination paper shall be accompanied by a certified copy of the entry relating to the candidate in the electoral roll for the Parliamentary constituency in which the candidate is registered as an elector;

(iii) every candidate shall deposit or cause to be deposited a sum of Rupees Fifteen Thousand only. This amount may be deposited in cash with the Returning Officer at the time of presentation of the nomination paper or deposited earlier in the Reserve Bank of India or in a Government Treasury and in the latter case a receipt showing that the said deposit of the sum has been so made is required to be enclosed with the nomination paper;

(iv) forms of nomination papers may be obtained from the above said office at the time aforesaid;

(v) the nomination papers, other than those rejected under sub-section (4) of section 5B of the Act, will be taken up for scrutiny at the said office in Room No. 29, Ground Floor, Parliament House, New Delhi on **Monday, the 2nd of July, 2012 at 11 A.M;**

(vi) the notice of withdrawal of candidatures may be delivered by a candidate, or any one of his proposers or seconders who has been authorised in this behalf in writing by the candidate, to the undersigned at the place specified in paragraph (i) above **before three o'clock in the afternoon of 4th of July, 2012;**

(vii) in the event of the election being contested, the poll will be taken on Thursday, the **19th of July, 2012** between the hours of **10 A.M. and 5 P.M.** at the places of polling fixed under the rules.

New Delhi,
Dated the 16th of June, 2012.

**V.K. AGNIHOTRI,**
*Returning Officer for the Presidential Election, 2012*
*and*
*Secretary General, Rajya Sabha.*

**BHANWAR LAL,**
*Chief Electoral Officer &*
*E. O. Principal Secretary to Government.*

—x—

Printed and Published by the Commissioner of Printing, Govt. of Andhra Pradesh, at Govt. Central Press, Chanchalguda, Hyderabad.

Registered No. HSE–49/2012-2014. [Price : ₹. 0-25 Paise.

RIGHT TO INFORMATION

# ఆంధ్ర ప్రదేశ్ రాజ పత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

PART-V EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 52-ఏ] హైదరాబాదు, శనివారము, జూన్ 16, 2012.

## భారత ఎన్నికల కమీషన్ స్టాట్యుటరీ ప్రకటనలు మరియు ఇతర ఎన్నికల ప్రకటనలు

## ప్రభుత్వ ప్రకటనలు

—x—

సాధారణ పరిపాలన (ఎన్నికలు - ఎఫ్) శాఖ

భారత రాష్ట్రపతి పదవి ఎన్నికకు సంబంధించిన రిటర్నింగ్ అధికారి–సెక్రటరీ జనరల్ వారి బహిరంగ ప్రకటన

[మెమో నెం. 5742/ఎన్నికలు–ఎఫ్/2012–10, సాధారణ పరిపాలన (ఎన్నికలు–ఎఫ్) శాఖ, తేది : జూన్ 14, 2012]

భారత అసాధారణ రాజపత్రము పార్ట్-II, సెక్షన్ 3(iii), తేది: జూన్ 16, 2012, భారత రాష్ట్రపతి పదవి ఎన్నికకు గాను, రిటర్నింగ్–అధికారి మరియు రాజ్యసభ సెక్రటరీ జనరల్ గారు ప్రచురించిన బహిరంగ ప్రకటన పున: ప్రచురించడమైనది.

## భారత రాష్ట్రపతి పదవికి ఎన్నికకు సంబంధించి బహిరంగ ప్రకటన

భారత రాష్ట్రపతి పదవిని భర్తీ చేయడానికి ఎన్నికను నిర్వహించడం కోసం 1952, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల చట్టంలోని 4వ విభాగం (1)వ ఉప-విభాగం క్రింద భారత ఎన్నికల సంఘం ఒక నోటిఫికేషనును జారీ చేసినందున, అట్టి ఎన్నికకు రిటర్నింగు అధికారి, వి. కె. అగ్నిహోత్రి అయిన నేను ఇందుమూలంగా ఈ క్రింది విధంగా నోటీసును జారీచేస్తున్నాను.

(i) నామినేషను పత్రాలను దిగువ సంతకం చేసిన వారికి కొత్త ఢిల్లీలోని పార్లమెంట్ హౌజ్, గ్రౌండ్ ఫ్లోర్‌లోని రూమ్ నెం. 29లో గల ఆయన కార్యాలయంలో గాని లేదా అనివార్య పరిస్థితులలో ఆయన గైర్హాజరైనట్లయితే, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులైన సదరు కార్యాలయంలోని రాజ్యసభ సచివాలయం జాయింట్ సెక్రటరీ శ్రీ ఎస్. కె. గంగూలి / శ్రీ దీపక్ గోయల్, జాయింట్ సెక్రటరీలకు 2012, జూన్ 30వ తేదీ దాటకుండా ఏదేని రోజున (ప్రభుత్వ సెలవు దినం కాకుండా) ఉదయం11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల మధ్య అభ్యర్థిగాని లేదా ఆయన ప్రతిపాదకులు లేదా రెండవ ప్రతిపాదకులలో ఎవరైనా ఒకరు అందజేయవచ్చు ;

(ii) ప్రతి నామినేషను పత్రంతో పాటుగా, ఆ అభ్యర్థి ఓటరుగా నమోదుచేసుకొన్న పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్ల జాబితాలో అభ్యర్థికి సంబందించిన నమోదు ధృవీకృత ప్రతిని జత చేయాలి;

(iii) ప్రతి అభ్యర్థి పదిహేను వేల రూపాయల మొత్తాన్ని మాత్రమే డిపాజిటు చేయవలెను లేదా డిపాజిటు చేయించవలెను. ఈ మొత్తాన్ని నామినేషను పత్రం సమర్పించే సమయంలో రిటర్నింగు అధికారికి నగదు రూపంలో డిపాజిటు చేయవచ్చు లేదా భారత రిజర్వు బ్యాంకులో లేదా ప్రభుత్వ ఖజానాలో అప్పటికే డిపాజిట్ చేసి ఉండవచ్చు. రెండవ సందర్భంలో, ఆ విధంగా అట్టి మొత్తాన్ని డిపాజిట్ చేయడం జరిగిందనే దానిని తెలియపర్చే రశీదును నామినేషను పత్రంతో జత చేయవలసిన అవసరముంటుంది;

(iv) పైన పేర్కొన్న సమయంలో సదరు కార్యాలయం నుండి నామినేషను పత్రాలను పొందవచ్చు;

(v) చట్టంలోని 5 బి విభాగంలోని (4)వ ఉప-విభాగం క్రింద తిరస్కరించబడనవి కాకుండా, ఇతర నామినేషను పత్రాలను కొత్త ఢిల్లీలోని పార్లమెంటు హౌజ్, గ్రౌండ్ ఫ్లోర్, రూమ్ నెం. 29లో 2012, జూలై 2వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు పరిశీలన కోసం చేపట్టడమవుతుంది;.

(vi) అభ్యర్థిత్వాల ఉపసంహరణ నోటీసును అభ్యర్థి లేదా అభ్యర్థి ఇందుకోసం రాతపూర్వకంగా అధికారమిచ్చిన ఆయన ప్రతిపాదకులు లేదా రెండవ ప్రతిపాదకుల్లో, ఎవరో ఒకరు పై పేరాగ్రాఫ్( )లో నిర్దిష్టపర్చిన ప్రదేశంలో, ఈ దిగువ సంతకందారుకు 2012, జూలై 4వ తేదీ సాయంత్రం మూడు గంటల లోపు సమర్పించవచ్చు;

(vii) పోటీచేస్తున్న అభ్యర్థుల మధ్య ఎన్నిక జరుగుతున్న సందర్భంలో, నియమావళి క్రింద నిర్ణయించిన పోలింగ్ ప్రదేశాలలో 2012, జూలై 19వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య పోలింగు నిర్వహించడమవుతుంది.

కొత్త ఢిల్లీ,
తేదీ : 16-6-2012.

వి. కె. అగ్నిహోత్రి
2012, రాష్ట్రపతి ఎన్నికల
రిటర్నింగు అధికారి మరియు
సెక్రటరీ-జనరల్, రాజ్యసభ.

భన్వర్ లాల్,
ప్రధాన ఎన్నికల అధికారి మరియు
పదవీ రీత్యా ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

—x—

Printed and Published by the Commissioner of Printing, Govt. of Andhra Pradesh, at Govt. Central Press, Chanchalguda, Hyderabad.